నమస్తే తెలంగాణ
మంచిర్యాల
కుమ్రం భీం ఆసిఫాబాద్
5 | బుధవారం 22 మే 2024 | MANCHERIAL KUMURAM BHEEM ASIFABAD

ఆర్ఎంపీల క్లినిక్‌ల తనిఖీ

నెన్నెల, మే 21 : మండలంలోని గ్రామాల్లో ఆర్ఎంపీలు ఇష్టానుసారంగా వైద్యం అందిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని నెన్నెల పీహెచ్‌సీ వైద్యాధికారి లక్ష్మణ్ హెచ్చరించారు. జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు మంగళవారం నెన్నెలలోని పలు ఆర్ఎంపీల క్లినిక్‌లను ఆయన తనిఖీ చేశారు. వారు అందిస్తున్న వైద్యం, మందులను పరిశీలించారు. ఇష్టానుసారంగా వైద్యం చేసి ప్రాణాలకు ముప్పు తెచ్చే ఆర్ఎంపీలపై చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం నెన్నెలకు చెందిన సాయి పల్లవి అనే బాలిక ఆర్ఎంపీ వైద్యంతో మృతి చెందగా, ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ వెంట ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

నెన్నెలలో ఆర్ఎంపీ క్లినిక్‌ను తనిఖీ చేస్తున్న డాక్టర్

రక్షణ సూత్రాలు పాటించాలి

● కార్పొరేట్ సేఫ్టీ జీఎం కే గురువయ్య ● కాసిపేట 2 ఇంక్లైన్ గనిలో మ్యాన్ రైడింగ్ తనిఖీ

కాసిపేట, మే 21 : విధి నిర్వహణలో రక్షణ సూత్రాలు పాటిస్తే ఎలాంటి ప్రమాదాలు జరగవని కార్పొరేట్ సేఫ్టీ జీఎం కే గురువయ్య అన్నారు. మంగళవారం మందమర్రి ఏరియాలోని కాసిపేట 2 ఇంక్లైన్ గనిలో నూతనంగా ఏర్పాటు చేసిన చైర్ లిఫ్ట్ మ్యాన్ రైడింగ్ సిస్టమ్‌ను బెల్లంపల్లి రీజినల్ సేఫ్టీ జీఎం కే రఘుకుమార్, బెల్లంపల్లి రీజియన్ ఈఅండ్ఎం సేఫ్టీ జీఎం రామానందంతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చైర్ లిఫ్ట్ మ్యాన్ రైడింగ్ ఆపరేటింగ్‌లో ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు, రక్షణ సూత్రాలు వివరించారు. ఏరియా సేఫ్టీ అధికారి ఎం రవీందర్, గని అధికారులు పాల్గొన్నారు.

మ్యాన్ రైడింగ్‌ను పరిశీలిస్తున్న సేఫ్టీ జీఎం గురువయ్య, అధికారులు

చెక్కును అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

బీఆర్ఎస్‌కు కార్యకర్తలే బలం, బలగం

● వారికి అన్ని విధాలా అండగా ఉంటాం ● బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే చిన్నయ్య

కాసిపేట, మే 21 : బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే బలం.. బలగమని, వారికి ఎలాంటి ఆపదొచ్చినా అండగా ఉంటామని బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పేర్కొన్నారు. మంగళవారం కాసిపేట మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త షేక్ అంకూస్ నాలుగు నెలల క్రితం వాగులో పడి మృతి చెందగా, ఇన్సూరెన్స్ కింద మంజూరైన రూ.2 లక్షల చెక్కును ఆయన భార్య షేక్ చాంద్‌బీకి అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పల్లె చంద్రయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొల్లు రమణారెడ్డి, ఎంపీటీసీలు కొండబత్తుల రాంచందర్, అక్కెపల్లి లక్ష్మి, మాజీ సర్పంచ్ ఆడె బాదు, మాజీ ఉపసర్పంచ్ బోయిని తిరుపతి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు అగ్గి సత్తయ్య, నాయకులు చింతల భీమయ్య, మడిపల్లి తిరుపతి, బుగ్గ రాజు పాల్గొన్నారు.

సాగుకు సన్నద్ధం

మంచిర్యాల జిల్లాలో వానకాలం ప్రణాళిక రెడీ

● 1,62,094 ఎకరాల్లో పత్తి, 1,61,958 ఎకరాల్లో వరి సాగయ్యే అవకాశం
● అందుబాటులో విత్తనాలు
● పొలం పనుల్లో బిజీగా మారుతున్న రైతన్న
● పొంచి ఉన్న నకిలీ విత్తనాల ముప్పు

మంచిర్యాల, మే 21 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : వానకాలం సాగుకు రైతన్నలు సన్నద్ధమవుతున్నారు. ఈ ఏడాది వరుణుడు ముందుగానే పలకరించడం.. ఈసారి విస్తృతంగా వానలు పడే అవకాశముందని వాతావరణ శాఖ చెప్పడంతో అన్నదాతలు ఇప్పటి నుంచే పొలం పనుల్లో బిజీ అవుతున్నారు. ఈసారి మంచిర్యాల జిల్లాలో 1,62,094 ఎకరాల్లో పత్తి, 1,61,958 ఎకరాల్లో వరి సాగయ్యే అవకాశముండగా, అధికారులు అందుకనుగుణంగా ప్రణాళికలు రూపొందించారు.

అత్యధికంగా వరి, పత్తి సాగు

మంచిర్యాల జిల్లాలో అత్యధికంగా వరి, పత్తి సాగు చేయనున్నారు. 1,61,958 ఎకరాల్లో వరి వేయనుండగా, 34,85,416 కిలోల వరి విత్తనాలు, 1,62,094 ఎకరాల్లో పత్తి వేయనుండగా, 3,78,305 ప్యాకెట్ల పత్తి విత్తనాలను వ్యవసాయ శాఖ అధికారులు అందుబాటులో ఉంచారు. మంచిర్యాల జిల్లాలో ఈ పంటలకే ప్రధాన డిమాండ్ ఉండగా, రైతులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసేందుకు రెడీ అయ్యారు.

సాగుపై అవగాహన ఏది?

కేసీఆర్ సర్కారులో యేటా సీజన్‌కు ముందే మన తెలంగాణ–మన వ్యవసాయం పేరిట అవగాహన కార్యక్రమాలు నిర్వహించింది. మంచిర్యాల జిల్లాలో 18 మండలాలుండగా, 3,35,517 ఎకరాల్లో పంటలు సాగయ్యే అవకాశమున్నది. కాగా, వర్షాకాలం సమీపిస్తున్నా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సాగుకు సంబంధించి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. గతంలో నకిలీ విత్తనాల నిర్మూలన కోసం, పంటల సాగులో అత్యధిక దిగుబడుల కోసం అవసరమైన సలహాలు–సూచనలు ఏఈవోల ద్వారా అందించేవారు. ప్రస్తుతం ఇవేమీ లేకపోగా రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు ఇచ్చేవారే కరువయ్యారు.

నకిలీ విత్తనాలపై అప్రమత్తత అవసరం

వానకాలం సీజన్ ప్రారంభమవుతుండగా, నకిలీ విత్తనాలపై రైతులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. మంచిర్యాల జిల్లాను ఆనుకొని ఉన్న మహారాష్ట్ర నుంచి, నప్పటికీ అవి ఫలించని కారణంగా సమస్య యథాతథంగానే ఉండిపోయింది. గతేడాది జూలైలో వారం పాటు ఆండాళమ్మ కాలనీ నివాసితులు ఆందోళనలను ఉధృతం చేశారు. చెత్త బండ్లను అడ్డుకోవడం, డంప్‌యార్డులోనే కుటుంబాలతో సహా వచ్చి కూర్చోవడం, అధికారులను నిలదీయడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ మారుతీప్రసాద్ అండాళమ్మ కాలనీ వాసుల్లో కొందరిని సంప్రదించి వారిని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాహుల్ వద్దకు తీసుకువెళ్లారు. ఆండాళమ్మ కాలనీ నివాసితులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కానీ.. ఇప్పటికీ నెరవేర్చలేదు. కాగా, ప్రస్తుతానికి మంచిర్యాల మున్సిపాలిటీ నుంచి రోజుకి 45 మెట్రిక్ టన్నుల చెత్తను సేకరిస్తున్నారు. 60 వాహనాల్లో చెత్తను వార్డుల్లోనుంచి డంప్ యార్డుకు తరలిస్తున్నారు.

డంప్‌యార్డు తరలించేదెప్పుడో?

ఏళ్లకేళ్లుగా ప్రజలను పట్టి పీడిస్తున్న సమస్య

● పోచంపాడ్‌లో నాలుగెకరాలు కేటాయించిన కేసీఆర్ సర్కారు ● ఇప్పటికీ స్వాధీనం చేసుకోని మున్సిపాలిటీ
● ఆందోళనలు చేసినా దొరకని పరిష్కారం ● ఇచ్చిన హామీని నెరవేర్చని అధికారులు
● దుర్వాసనతో అనారోగ్యం బారిన పడుతున్న ఆండాళమ్మకాలనీ, గ్రీన్‌సిటీ, రంగంపేట వాసులు

మంచిర్యాల పట్టణం ఆండాళమ్మ కాలనీలోని డంప్‌యార్డు

అదనపు కలెక్టర్ రాహుల్‌ను కలిసి వినతిపత్రం అందిస్తున్న ఆండాళమ్మ కాలనీ వాసులు (ఫైల్)


డంప్‌యార్డు కోసం స్థలాన్ని కేటాయిస్తూ కలెక్టర్ ఇచ్చిన ప్రొసీడింగ్ కాపీ

మంచిర్యాలటౌన్, మే 21 : మంచిర్యాలను డంప్ యార్డు సమస్య పట్టిపీడిస్తోంది. 30 ఏళ్లక్రితం.. అప్పటి జనాభాకు అనుగుణంగా ఏర్పాటు చేసిన డంప్ యార్డునే ఇప్పటికీ వాడుతుండగా, ప్రజలు అష్టకష్టాలు పడాల్సి వస్తున్నది. ప్రస్తుతం పెరిగిన జనావాసాలు, జనాభాకు ఇప్పుడున్న ఆండాళమ్మకాలనీలోని డంప్‌యార్డు ఏమాత్రం సరిపోవడం లేదు. అన్ని పట్టణాల్లో అవసరమైన మేరకు డంప్‌యార్డులు ఏర్పాటు చేసుకోవాలని గత కేసీఆర్ సర్కారు నిర్ణయం తీసుకొని, ఆ మేరకు భూమిని కూడా కేటాయించింది. అందులో భాగంగానే మంచిర్యాల మున్సిపాలిటీకి గతేడాది అక్టోబర్‌లో హాజీపూర్ మండలం పోచంపాడ్ గ్రామ శివారులోని నాలుగెకరాల స్థలాన్ని కేటాయిస్తూ కలెక్టర్ ప్రొసీడింగ్స్ ఇచ్చారు. కానీ ఇప్పటివరకు మున్సిపాలిటీ ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకోలేదు. పదేళ్లక్రితం వేంపల్లి గ్రామ శివారులో స్థలం కేటాయించగా, ఆ సమయంలో గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు కోర్టును ఆశ్రయించడంతో ఆ ప్రక్రియ నిలిచిపోయింది. అయితే, కేసీఆర్ సర్కారులో మంచిర్యాల మున్సిపాలిటీ పరిధిని ఆనుకొని ఉన్న హాజీపూర్ మండలం పోచంపాడ్ గ్రామ శివారులో ఉన్న ప్రభుత్వ స్థలం సర్వేనంబర్ 94లో నాలుగు ఎకరాల స్థలాన్ని కేటాయించింది. డంప్ యార్డు పోచంపాడ్‌కు తరలిపోతే ఇక ఆండాళమ్మకాలనీ, గ్రీన్‌సిటీ, రంగంపేట ప్రాంతాల్లో నివసించే ప్రజలకు ఉపశమనం కలుగుతుందని భావించారు. కానీ ఇప్పటివరకు డంప్‌యార్డు విషయంలో మున్సిపల్ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. దీని నుంచి తీవ్ర దుర్వాసన రావడం, రాత్రివేళల్లో నిప్పంటుకొని పొగలు రావడం లాంటి అంశాలతో చుట్టుపక్క ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలువురు అనారోగ్యం బారిన పడిన సందర్భాలు ఉన్నాయి. దీంతోపాటు డంప్ యార్డుకు దగ్గరగా కొత్తగా నివాస ప్రాంతాలు ఏర్పడడం, ఆండాళమ్మ కాలనీ కూడా విస్తరించడంలాంటివి జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో డంప్‌యార్డును ఇక్కడి నుంచి తరలించాలన్న డిమాండ్ చాలా రోజుల నుంచి ఏర్పడింది. ఏడాదిగా ఈ డిమాండ్ మరింత బలపడింది. అయితే మున్సిపల్ పాలక, అధికార వర్గాలు గతంలోనే చాలా ప్రయత్నాలు చేసి

వరిధాన్యంపై కొనుగోలు కేంద్రం బాధ్యులతో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రత్యేక కార్యదర్శి కృష్ణఆదిత్య, కలెక్టర్ సంతోష్

ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ త్వరగా పూర్తవ్వాలి

● రాష్ట్ర ప్రత్యేక కార్యదర్శి కృష్ణఆదిత్య
● నస్పూర్‌లో కొనుగోలు కేంద్రం పరిశీలన

సీసీసీ నస్పూర్, మే 21 : వరిధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ త్వరగా పూర్తవ్వాలని రాష్ట్ర ప్రత్యేక కార్యదర్శి, కార్మిక శాఖ కమిషనర్ కృష్ణ ఆదిత్య ఆదేశించారు. మంగళవారం నస్పూర్ మున్సిపాలిటీలోని సీతారాంపల్లి గ్రామంలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ బదావత్ సంతోష్, అదనపు కలెక్టర్ సభావత్ మోతీలాల్, జిల్లా ఇన్‌చార్జి పౌర సరఫరాల శాఖ అధికారి హరికృష్ణతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, నిబంధనల మేరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నదన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతుల కోసం తాగునీరు, తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. గన్నీ సంచులతో పాటు టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ గోపాల్, మున్సిపల్ కమిషనర్ చిట్యాల సతీశ్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగించుకోవాలి

జైపూర్, మే 21 : రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, కార్మికశాఖ కమిషనర్ కృష్ణ ఆదిత్య అన్నారు. మంగళవారం రామారావుపేట గ్రామంలోని కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ బదావత్ సంతోష్‌తో కలిసి సందర్శించారు. అనంతరం వడ్ల నాణ్యత గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మోతీలాల్, జిల్లా ఇన్‌చార్జి పౌరసరఫరాలశాఖ అధికారి హరికృష్ణ, ఏపీఎం రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

నెలాఖరులోగా పూర్తవ్వాలి

నస్పూర్, మే 21 : ఈ నెలాఖరులోగా ధాన్యం కొనుగోళ్లు పూర్తవ్వాలని రాష్ట్ర ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్య అన్నారు. మంగళవారం నస్పూర్‌లోని కలెక్టరేట్‌లో మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల కలెక్టర్లు బదావత్ సంతోష్, వెంకటేశ్ ధోత్రే, అదనపు కలెక్టర్లు రాహుల్, మోతీలాల్, వేణులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేసి రైతులకు మద్దతు ధర చెల్లించాలన్నారు. కొనుగోళ్ల వివరాలను తప్పనిసరిగా రిజిష్టర్‌లో నమోదు చేయాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన కొనుగోలు కేంద్రాలను సీజ్ చేసి సంబంధిత వ్యక్తులపై తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కలెక్టర్ బదావత్ సంతోష్ మాట్లాడుతూ జిల్లా గ్రామీణాభివృద్ధి ఆధ్వర్యంలో 136, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో 89, మెప్మా ఆధ్వర్యంలో 10, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో 51 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవోలు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

సోమగూడెంలో కేంద్ర బృందం పర్యటన

మహిళా సంఘాల పనితీరుపై అధ్యయనం

కాసిపేట, మే 21 : బెల్లంపల్లి మండలం సోమగూడెంలో కేంద్ర గణాంక శాఖ సహాయ అధికారుల బృందం మంగళవారం పర్యటించింది. సోమగూడెం గ్రామ పంచాయతీలో స్వయం సహాయక మహిళా సంఘాల పనితీరుపై అధ్యయనం చేసింది. మహిళా సంఘాల సభ్యులతో సమావేశమై రుణాలు.. తదితర అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మహిళా సంఘాల ఆధ్వర్యంలో చేపడుతున్న కుట్టు మిషన్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహేందర్, ఎంపీవో వేదాల శ్రీనివాస్, కార్యదర్శి సంబోదు రాజలింగు, ఏపీవో ఏస్తర్‌డేవిడ్, ఎంపీఎం శ్యామల, సీసీ రామకృష్ణ, మహిళా సమాఖ్య సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

మహిళా సంఘాల సభ్యులతో సమావేశమై మాట్లాడుతున్న కేంద్ర బృందం సభ్యులు

జైపూర్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మందమర్రి రూరల్ : ఆదిల్‌పేట్‌లో బీఆర్ఎస్ నాయకులు, రైతులు..

అన్ని రకాల వడ్లకు బోనస్ ఇవ్వాల్సిందే

● రైతులు, బీఆర్ఎస్ నాయకుల డిమాండ్
● సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మల దహనం

మందమర్రి రూరల్/జైపూర్, మే 21 : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం అన్ని రకాల వడ్లకు క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ ఇవ్వాల్సిందేనని రైతులు, బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం ఆదిల్‌పేట్ గ్రామంలో జడ్పీటీసీ వేల్పుల రవి ఆధ్వర్యంలో రైతులు ధర్నా నిర్వహించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ఆచరణ సాధ్యం కాని హామీలిచ్చి గద్దెనెక్కిందని మండిపడ్డారు. మద్దతు ధరతో పాటు రైతుల ఖాతాలో ఎలాంటి నిబంధనలు లేకుండా క్వింటాలుకు రూ.500 బోనస్ వేయాలని డిమాండ్ చేశారు. జైపూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. బీఆర్ఎస్ నాయకుడు డాక్టర్ రాజా రమేశ్ మాట్లాడుతూ సన్న వడ్లకు మాత్రమే రూ. 500 బోనస్ ఇస్తామనడం బాధాకరమన్నారు. ఆయాచోట్ల వైస్ ఎంపీపీ లౌడం రాజ్‌కుమార్, కో ఆప్షన్ నసీరొద్దీన్, జైపూర్ మండల అధ్యక్షుడు అరవిందరావు, జడ్పీటీసీ సునీత తిరుపతి, ఎంపీటీసీ బడుగు రవి, జైపూర్ సర్పంచ్ రాజమల్లు, సోషల్ మీడియా ఇన్‌చార్జి శేఖర్, రవి, సాగర్ రెడ్డి, పూర్ణ చందర్, శ్యామ్, నాగరాజు, మల్లేశ్, కో ఆప్షన్ నసీరొద్దీన్, మాజీ సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

150 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు

మందమర్రి, మే 21 : పట్టణంలోని టోల్ ప్లాజా వద్ద మంగళవారం రామగుండం టాస్క్‌ఫోర్స్ పోలీసులు 150 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. జగిత్యాల నుంచి మహారాష్ట్రకు ఐచర్ వాహనంలో బియ్యం తరలిస్తున్నారన్న సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ సంజయ్, ఎస్ఐ ఉపేందర్ సిబ్బందితో కలిసి స్థానిక టోల్‌ప్లాజా వద్ద తనిఖీలు చేశారు. ఈ క్రమంలో అటుగా వస్తున్న ఐచర్ వాహనాన్ని పరిశీలించారు. అందులో రూ.4.50 లక్షల విలువైన 150 క్వింటాళ్ల బియ్యం ఉండగా, స్వాధీనం చేసుకొని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. డ్రైవర్ మహమూద్ అలీని అదుపులోకి తీసుకొని విచారించగా ఆసిఫాబాద్ జిల్లా వాంకిడికి చెందిన శంశీర్ జగిత్యాల జిల్లాలో తక్కువ ధరకు రేషన్ బియ్యం కొని మహారాష్ట్రకు తరలిస్తుంటాడని తెలిపాడు.

ఖాప్రి పాఠశాలలో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారీ

పాఠశాలల అభివృద్ధి పనులు పూర్తవ్వాలి

ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీ

ఆసిఫాబాద్ టౌన్, మే 21 : ఈ విద్యా సంవత్సరం ప్రారంభమయ్యేలోగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పనులు పూర్తవ్వాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారీ అన్నారు. మంగళవారం ఆసిఫాబాద్ మండలం ఖాప్రి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చేపడుతున్న పనులను డీఈవో అశోక్, టీఎస్ఈడబ్ల్యూఐడీసీ ఏఈ శశిధర్‌తో కలిసి పరిశీలించారు. జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు ఏర్పాటు చేసిందన్నారు. అనంతరం జిల్లా కేంద్రంలోని బజార్ వాడిలో ఆసిఫాబాద్ మండల సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఏకరూప దుస్తుల కుట్టు మిషన్ కేంద్రాన్ని సందర్శించారు. పాఠశాలల ప్రారంభం రోజునే విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించేందుకు సిద్ధం చేయాలని, ప్రభుత్వం అందించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా దుస్తుల తయారీ కోసం 78 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

రామరావుపేటలో నిర్వాహకులతో మాట్లాడుతున్న ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణ ఆదిత్య